06ATP27_06ATP27.qxd 03-02-2024 PM 10:34 Page 1



## చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలూరి రుషింగప్ప



చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలూరి రుషింగప్ప

**ధర్మవరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా చేనేత (తొగట) వర్గానికి చెందిన నీలూరి రుషింగప్పని జాతీయ అధ్యక్షుడు అవ్వారు. మల్లికార్జున శనివారం ప్రకటించడం జరిగింది. జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడుగా తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేనేత బిసి కుల సంఘాలలో ముప్పై సంవత్సరాల నుంచి అణగారిన వెనుక బడిన వర్గాల కోసం అను నిత్యం సేవా కార్యక్రమాలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రభుత్వ పథకాలు అందే విధంగా ప్రజల కోసం పని చేయడం జరిగిందని ఈ క్రమంలో గుర్తించి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. ధర్మవరంలో అత్యధికంగా చేనేత వర్గానికి చెందిన ఓటర్లు శాతం ఎక్కువ ఉన్నందున గుర్తించి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే చేనేత కష్టాలు తీర్చి చేనేతల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ మహిళ వైద్యుల దినోత్సవం

**ధర్మవరం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న స్పందన ఆసుపత్రి డాక్టర్ పావని

లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ మహిళా వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని స్పందన ఆసుపత్రి డాక్టర్ పావని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ ఎలిజిబిత్ బ్లాక్ వెల్ యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ ఆవిడ పుట్టిన రోజును ఫిబ్రవరి మూడవ తేదిన జాతీయ మహిళా వైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిఆపరు. వైద్య రంగంలో మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని, మహిళలు అన్ని రంగములలో నాడు ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళా వైద్యుల దృఢత్వం, అంకితభావంతో విజయాలను జరుపుకోవడానికి ఈ రోజు ఒక మంచి అవకాశం అని తెలిపారు. వైద్య వృత్తిలో లింగ సమానత్వం కోసం కొనసాగుతున్న సవాళ్లు, అవకాశాల గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక చక్కటి అవకాశం అయినా శుభ్రతమైన రోజు అని తెలిపారు. దేశ, విదేశాలలో మహిళ వైద్యులు వైద్య వృత్తిలో ఎన్నో విజయాలను సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం జరిగిందన్నారు. వారందరికీ నాడు మహిళా వైద్య ఉ ద్యోగులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులకు తోడుగా, తన కుటుంబంలో ఒక మార్గదర్శిగా, కుటుంబములోని పిల్లలకు ఒక గురువుగా, సమాజంలో మంచి గుర్తింపు వైద్య వృత్తిలో పొందడం జరుగుతోందని తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే సుధాకర్

**- సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డిపై చేసిన వ్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్

పదవుల కోసం ఏనాడు రఘువీరారెడ్డి ఆశపడలేదన్నారు. రాహుల్ గాంధృకి అవమానం జరిగిందని రఘువీరా రాజకీయాల్లోకి ఎంట్రీ కావడం జరిగిందన్నారు. రఘువీరారెడ్డి ప్రజలకు చేసిన సేవలను గుర్తించి పదవులు వచ్చాయన్నారు. సుప్రీం కోర్టు జడ్జితో అయినా సరే ఎంక్వైరీ వేయించండి అని ఛాలెంజ్ చేశారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఎలాంటి అవినీతి ఆరోపణలు చేయలేదని క్లీన్ చిట్ వస్తుందన్నారు. మడకశిర నియోజకవర్గం రాజకీయాలను గాడిన పెట్టడానికే రఘువీరారెడ్డి సిద్దంగా ఉన్నామన్నారు. స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పల్లె బాట మడకశిర నుంచి ప్రారంభిస్తామని తెలిపారను. అదే బాటలో తనయురాలు షర్మిలా 5వ తేది మడకశిర నుంచి పల్లెబాట ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌లు, మంజునాథ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప విజయానికి కృషి చేయండి

**మడకశిర ఫిబ్రవరి 03 ప్రభాతవార్త;**



ఈరలక్కప్పను సన్మానించిన సురంగాలశ్రీనివాసులు

వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప విజయానికి కృషి చేయాలని వైకాపా నాయకుడు సురంగాల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప శనివారం సురంగాల శ్రీనివాసులును కలిసి తనవిజయానికి కృషిచేయాలని అభ్యర్థించారు. సురంగాల శ్రీనివాసులు నీతో కలసి ఇంటింటికి వెళ్ళి జగన్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించి జగన్ పాలనలోనే ప్రజలకు వంద శాతం సంక్షేమం అందుతోందని తామంతా వివరించి మరొక్క సారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని నీ గెలుపుకు తామంతా కలసి కట్టుగాపోరాడుతామని ఈసందర్భంగా హామీఇచ్చారు. అనంతరం ఈరలక్కప్పను సురంగాల శ్రీనివాసులు మరియు వైకాపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఇసుక కోసం పాట్లు

**అగళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

సామాన్యులు ఇసుక లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నా, ఇళ్లు నిర్మించుకోవాలన్నా చిన్న చిన్న పనులకు కూడా తప్పని సరిగా ఇసుక అవసరం. జుపస్తుతం ఇసుక రీచ్‌లు లేకపోవడంతో ప్రభుత్వం గుర్తించిన చోట ఇసుకను తీసుకురావాల్సిన పరిస్థితి. ప్రభుత్వ పనులకు మాత్రం ఇండెంట్లు ఇస్తున్నారు. ప్రైవేట్ పనులకు ఇండెంట్లు ఇవ్వడం లేదు. ఫలితంగా పాత ఇళ్ల రిపేరీ, చిన్న ఇళ్ల నిర్మాణం, మరుగుదొడ్లు లాంటివి నిరిర్మంచుకోవడానికి అధికారులు, ముఖ్యంగా రెవెన్యూ పోలీసు అధికారులతోపాటు భూగర్భశాఖ అధికారులు కమిటీగా అనుమతితో ఇండెంట్లు ఇస్తే మరుగుదొడ్లు లాంటివి పూర్తి చేసుకుంటారు.

## షర్మిల సభను విజయవంతం చేయండి

**అగళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

ఈ నెల 5వ తేది మడకశిర పట్టణంలో పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, బి బ్లాక్ అధ్యక్షులు త్యాగరాజు, కన్వీనర్ లోకేష్ తెలిపారు. 5వ తేది సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ఉంటుందని సభను విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు మడకశిర పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## బాబు నాకు భరోసా.. నేను మీకు భరోసా..

**- శ్రీసత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి**

**పెనుకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బికె

బాబు నాకు భరోసా.. నేను మీకు భరోసా అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉద్దేశించి పార్థసారధి అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024ఎన్నికల్లో అభ్యర్థిగా నేనేఉంటానన్నారు. మీకు ఎలాంటి అనుమానం వద్దు అని అన్నారు. మీరు నాకు అండగా ఉండండి నేను మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. చంద్రబాబునాయుడు సహకారంతో పెనుకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశ: పార్టీ అధికారం చేపడుతుందని వినుకొండ నుంచి తాను గెలుపొంది నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తానన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని నమ్మవద్దని పార్టీ అధిష్టానం పెనుకొండ అభ్యర్థిగా ఎవరని ప్రకటించలేదని ఆయన వివరించారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న అందరూ పార్టీ విజయం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు జివిపి నాయుడు, మాజీ జడ్పిటిసి చిన్నప్పయ్య, మాజీ ఎంపిపి కేశవయ్య, నాగరాజు, లక్ష్మినారాయణరెడ్డి, కన్నా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపాయి సీఎం జగన్‌కు కాస్ట్‌లీ సలహాదారులా..?

**- వైపీపీ ప్రభుత్వంకు ఇంత మంది సలహాదారుల అవసరమా..**

**- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**



మాట్లాడుతున్న తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

**పెనుకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రూపాయి సీఎం జగన్‌కు కాస్టలీ సలహాదారులా..? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. శనివారం పట్టణంలో తన కార్యాలయంలో ఆమె మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంకు ఇంత మంది సలహాదారులు అవసరామ..? అని ప్రశ్నించారు. ఏపి ప్రభుత్వం సలహాదారుల రూపంలో దాదాపు 680 కోట్ల ప్రజాధనం వృథా చేసిందని ఆమె ఆరోపించారు. ఒక్క సజ్జల రామకృష్ణారెడ్డికి రూ.140 కోట్లు కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. ప్రజలకు, ప్రజాధనానికి బాధ్యతగా ఉండాల్సిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రభుత్వం సలహాదారుల రూపంలో తన వారికి ప్రజాధనం ఇవ్వడం ఆర్థిక అరాచకానికి పరాకాష్ట అన్నారు. స్పెషల్ కేటగిరి కింద నియమించి క్యాబినెట్ హోదా ఎలా కల్పిస్తారు అని మండిపడ్డారు. ప్రభుత్వం విడుదల చేసే జీవోలను రహస్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏంటని అడిగారు. ప్రజలు, మేధావులందరూ కుల, మత, ప్రాంతానికి అతీతంగా ఆలోచన చేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత, మహిళలు ముందుకు వచ్చి ఈ అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, అడదాకులపల్లి మ ఆజీ సర్పంచు ప్రసాద్, మాగే చెరువు సర్పంచు నరసింహులు, కిష్టప్ప, కొండారెడ్డి, చిన్నపోతన్న, అంజినప్ప, గుట్టూరు శ్రీనివాసులు, వీరచిన్న, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మండలానికి రాక

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు మండల కన్వీనర్ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2:00 గంటలకు చెన్నేకొత్తపల్లి మండలంలోని, బసంపల్లి గ్రామంలో ఆసరా పథకం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారని, మండల కన్వీనర్ నర్సిరెడ్డి తెలియజేశారు. కావున మండల ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, బిఎల్‌ఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మహిళా పొదుపు సంఘాలు, వైఎస్‌ఆర్‌సిపి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 16న పెన్నహోబిళంలో రథసప్తమి, శ్రీవారి కళ్యాణోత్సవం

**- ఆహ్వాన పత్రికల విడుదలలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



రథసప్తమి, శ్రీవారి కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ శుక్రవారం రథసప్తమి వేడుకలు, శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆలయంలో ఆయన అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి రథసప్తమి, కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఓ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు శ్రీవారికి, లక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరుగుతాయని, 7 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారికి సహస్రనామార్చన, సూర్యప్రభ, గోవాహన, హనుమంత, గరుడ వాహనోత్సవాలు జరుగుతాయన్నారు. 11 గంటలకు శ్రీవారి కళ్యాణోత్సవం శ్రీమత్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

## సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోండి

**- ట్యాబుల పంపిణీలో పెన్నహోబిళం ఆలయ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొంటూ బాగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని పెన్నహోబిళం లక్ష్మినరసిం హస్వామి ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం మధ్యాన్నం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ట్యాబులను ఆయన ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆధునికీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం వెంకటస్వామి, వైసీపీ నాయకుడు దయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించండి

**-అధికారులకు ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్**

**-వజ్రకరూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాల తనిఖీ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. వజ్రకరూరు మండలంలోని వి.సి.కొత్తకోట, పి.సి.ప్యాపిలి, రాగులపాడు గ్రామాల్లోని 87, 88, 96, 97, 98, 99 పోలింగ్ కేంద్రాలతోపాటు పందికుంట, తట్రకల్లు, గంజికుంట, వజ్రకరూరు, కొనకొండ్ల, గూళపాల్యం గ్రామాల్లోని వివిధ పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ అక్కడి వసతులు, కల్పించాల్సిన సదుపాయాలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటరు ఎలాంటి ఇబ్బంది పడకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని జేసీ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ చంద్రశేఖర్, బీఎల్‌ఓలు ఉన్నారు.

## కన్నుల పండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

**- లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



పెన్నహోబిళంలో కన్నుల పండువగా జరుగుతున్న శ్రీవారి ప్రాకారోత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం పుష్యమాస అష్టమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారినిదర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరండి..!

**- అనంతపురం జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ బి.సురేష్‌నాయుడు**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న అనంతపురం జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ బి.సురేష్‌నాయకుడు



మాట్లాడుతున్న గుంతకల్లు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజాబాబు

ప్రతిఒక్కరూ రహదారి జాగ్రత్తలు పాటించి సురక్షి తంగా గమ్యస్థా నాలకు చేరాలని అనంతపురం జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ బి.సురేష్ నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర రవాణాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు గుంతకల్లు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజాబాబు అధ్యక్ష తన జరుగగా ఆయన ముఖ్య అతిథిగాను ఉరవకొండ యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత, హైకోర్టు అడ్వకేట్ కోరిచంద్రశేఖర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరి ప్రసాద్ యాదవ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు, అందులో ప్రయాణిస్తున్నవారు తప్పక సీటు బెల్టును, ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ ధరించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించని వారికి మోటారు వాహన చట్టం ప్రకారం 1,000 రూపాయలు జరిమానా విధించబడుతుందన్నారు. హెల్మెట్ ధరించని వారికి 1,000 రూపాయలు జరిమానాతోపాటు 3 నెలలు డ్రైవింగ్ లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని అలాంటి వారికి 1,500 రూపాయలు నుండి 5,000 రూపాయల వరకు జరిమానాతోపాటు ఏడాదిపాటు డ్రైవింగ్ లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు. అత్యంత వేగం ప్రమాదకరమని వేగంగా వాహనాలు నడిపితే 2,000 రూపాయలు జరిమానాతోపాటు జైలు శిక్ష, మద్యం సేవించి వాహనాలు నడిపితే 6 నెలలపాటు జైలుశిక్ష, 10వేల రూపాయలు జరిమానా లేక రెండూ విధించడం జరుగుతుందన్నారు. బడి బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకున్నా, 60 సంవత్సరాలు వయసు దాటినవారు నడిపినా, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించినా జరిమానా, పర్మిట్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. రోడ్డు ప్రమాదం గురించి సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సర్వీసుకు తెలియజేసిన, గాయపడిన వారిని హాస్పిటల్‌కు తీసుకొని వచ్చిన వారి పేరు వివరాలు తెలపాలని పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఒత్తిడి చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, ఖాదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని బ్రాహ్మణపల్లి, ఈశ్వరపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం నూతన తహశీల్దార్ భారతి పరిశీలించారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయనున్నారు. లైట్లు, మరుగుదొడ్లు, తాగునీరు, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సందీప్, విఆర్‌ఒలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 22న శ్రీలక్ష్మినారాయణస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ఠ

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండలంలోని కసాపురం గ్రామం దోసలుడికి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాలయంలో విగ్రహప్రాణప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశురాముడు శనివారం తెలిపారు. శ్రీశ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి మంగళశాసనాలతో శ్రీఆంజనేయ, గరుడ, పరశురామ, ధన్వంతరి, ధ్వజస్తంభం, శిఖర సహిత దేవాలయంలో శ్రీలక్ష్మినారాయణస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలిపునిచ్చారు.

## డిఎస్‌సి పేరుతో ముఖ్యమంత్రి కొత్త డ్రామాకు తెరతీ-శారు

**- టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికారప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్**

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి వైఎస్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిఎస్‌సి పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికారప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు, యువతను మరోసారి మోసం చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధమయ్యారన్నారు. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయన్న ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. ప్రతిపక్ష హోదాలో వైఎస్ జగన్ చెప్పిన మాటలను నమ్మి నిరుద్యోగులు ఓట్లు వేస్తే వారిని నిలువునా ముంచారన్నారు. 50 వేలకుపైగా ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వుంటే కేవలం 6 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి చేతులు ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తోందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి లేక 1700 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో పెట్టుబడి హబ్‌గా వుంటే వైసిపి ప్రభుత్వంలో గంజాయి హబ్‌గా మారిందని ఎద్దేవా చేశారు. నాశిరకం మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందన్నారు. ఎన్నడూలేని విధంగా సిఎం సభలకు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించి విద్యార్థులను సభలకు తరలించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆమ్లెట్ మస్తాన్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప, కురుబసాధికార జిల్లాఅధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు తలారి మస్తానప్ప, హనుమంతు, పాలమల్లికార్జున, ముక్కన్నగారి రామాంజినేయులు, లక్ష్మి, 25వవార్డు ఇన్‌చార్జ్ నందీశ్వర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

స్థానిక శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 21 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు పొందారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ డెక్స్ టెరిటీ గ్లోబల్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక కార్యక్రమానికి జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. టెక్నికల్ రౌండ్, గ్రూప్ డిస్కర్షన్, హెచ్‌ఆర్ రౌండ్, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 24 మందిని ఎంపిక చేశారు. అందులో 21 మంది శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలకు చెందిన వారే వుండడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కెసి హరికుమార్, ప్రిన్సిపాల్ గోపాల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో కెరియర్ ప్రమోషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వరప్రసాద్, అధ్యాపకులు బసెట్టి కృష్ణయ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



సమావేశంలో నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

కార్మికుల సమస్యల పరి ష్కారానికి వారి హక్కుల పరిర క్షణకు సిఐటియు ముందుంటుం దని యూనియ న్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఓబుల్ పేర్కొన్నారు. స్థానిక వసుధ ఫంక్షన్‌హాల్‌లో శనివారం స్థానిక యూనియన్ అధ్యక్షులు సూర్యనారాయణ, నిర్మల ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి తగిన వేతనం, నిబంధనల మేరకు రావాల్సిన బెనిఫిట్ కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తదుపరి పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, మల్లేష్, మహేష్, రామాంజినేయులు, ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు మురళి, శేఖర్, నరసింహులు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డిఏ పెంపుపై సిఎంకు కృతజ్ఞతలు

**-గ్రామ రెవెన్యూ సహాయకులు**

**విడపనకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



విఆర్‌ఏ సంఘం సహాయ కార్యదర్శి వై.ఎల్లప్ప

విఆర్‌ఎలకు డిఏ మంజూరు చేయడం పట్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా విఆర్‌ఏ సంఘం కార్యదర్శి వై.ఎల్లప్ప కృతజ్ఞతలు తెలిపారు. విఆర్‌ఎలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని సిఎం జగన్ నిలబెట్టుకున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ రెవెన్యూ సహాయకులకు సిఎం వైఎస్ జగన్ డిఏ పెంచి ఉద్యోగుల పక్షపాతినని మరోసారి నిరూపించుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రెవెన్యూశాఖకు సంబంధించి అన్ని తరగతుల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారని ఆయన తెలియచేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులు మండల అధ్యక్షులు హనుమంతు, రామాంజినేయులు, ఓబులేసు, వీరన్న, ఎర్రమ్మ, పెద్దన్న, తదితరులు డిఏ పెంపుపై హర్షం వ్యక్తం చేశారు.

## చౌకదుకాణాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**



చౌకధాన్యపు విక్రయ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సంయుక్తకలెక్టర్ అభిషేక్‌కుమార్

చౌకదుకాణాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డితనిఖీలుచేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి చౌక దుకాణాన్ని అధికారులు పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నిత్యవసర వస్తువులు అందించడంలో డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే విక్రయించాలని తూకాలలో ఎలాంటి మోసాలకు పాల్పడరాదని, అలా పాల్పడితే చట్ట ప్రకారంచర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులు లబ్ధిదారులకే చెందాలని బ్లాక్ మార్కెట్ తరలిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. లబ్ధిదారులకు విక్రయించే సమయాన్ని బోర్డులలో వెల్లడించాలని, అదే విధంగా ప్రభుత్వం సరఫరా చేసిన వస్తువుల ధరలను బోర్డులలో ప్రకటించాన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఎస్‌డిటి రమేష్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

07ATP03_07ATP03.qxd 03-02-2024 PM 11:36 Page 1



## ప్రతి ఇంటా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

ప్రతి ఇంటా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 29వవార్డులో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గుప్త నిధుల తవ్వకాల ముఠా అరెస్ట్



గుప్త నిధుల ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

యాడికి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని గుడిపాడు గ్రామం కంబగిరిస్వామి ఆలయం సమీపంలో గుప్తనిధుల కోసం శుక్రవారం రాత్రి 9 మంది నిందితులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టగా పోలీసులు సమాచారం తెలుసుకుని వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. శనివారం యాడికి పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించిన డిఎస్‌పి గంగయ్య 9 మంది గుప్త నిధుల ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఈ 9 మంది ఒకరికొకరు సమీప బంధువులని ఆయన తెలిపారు. పలు సెక్షన్ల కింద వారిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. గుప్త నిధుల ముఠా సభ్యులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రెడ్డి, పోలీసులు పవన్‌కుమార్‌రెడ్డి, సూర్యనారాయణ, చాంద్‌బాష, మహేష్, శివశంకర్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

## చెప్పాడు..చేయించి చూపించాడు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త




ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసిన దృశ్యం

గత మూడు రోజుల క్రితం పట్టణంలోని విజయనగర్‌కాలనీలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించిన సమయంలో కాలనీవాసులు ఆయనతో మాట్లాడుతూ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల పక్కన ట్రాన్స్‌ఫార్మర్ వుండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియచేశారు. ఈ విషయంపై పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన సొంత ఖర్చుతో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె వేయించారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ జె.సి అశ్మిత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతులు లేకుండా ఇసుక రీచ్

చిత్రావతి నదిలో ఇసుక తరలింపుతో గోతులు పడిన దృశ్యం



యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామం వద్ద చిత్రావతి నదిలో అనుమతులు లేకుండా ఇసుకను గత 5 రోజులుగా అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుక తవ్వకాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో శనివారం జిల్లా కలెక్టర్ ఇసుకరీచ్‌ను పరిశీలించేందుకు వస్తున్నారన్న సమాచారంతో రాత్రికి రాత్రే అక్కడున్న హిటాచి, వాహనాలను ఖాళీ చేయించడం జరిగింది.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్

యాడికి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



తహశీల్దార్ మోహనవల్లి

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా మోహనవల్లి శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ తెలిపారు. గత కొంతకాలంగా డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ విధులు నిర్వహిస్తూ వుండగా చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బదిలీపై మోహనవల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు.

## అద్వానీకి భారతరత్న ఇవ్వడం హర్షనీయం

పుట్లూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

మాజీ ఉపప్రధాని, బిజెపి సహా వ్యవస్థాపకులు ఎల్‌కె అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం హర్షనీయమని మండల బిజెపి అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో అద్వానీ చేసిన సేవలు ఎనలేనివన్నారు. ప్రజల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా అభివృద్ధి కోసం ముందుండి నడిపించారన్నారు. అద్వానీ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని ఆయన సేవలను, కార్యక్రమాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు.

## ఓబులేసుస్వామికి ప్రత్యేకపూజలు

యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలోని బొప్పేపల్లి కోనలో వెలసిన శ్రీఓబులేసుస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. శనివారం పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు కోనకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.

# నూతన సచివాలయ భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూతన గ్రామ సచివాలయ భవనంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

నంబులపూలకుంట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎదురుదొన గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనంను శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయం ద్వారానే గ్రామ స్వరాజ్యం తీసుకురావచ్చుని దృఢంగా నమ్మిన వ్యక్తి అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాని సచివాలయాల ద్వారానే అమలుపరచడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసే విధంగా రాష్ట్రంలో ప్రజారంజక పరిపాలన కొనసాగుతున్నదన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలోనే 98.55 శాతం పైచిలుకు హామీలను అమలుపరిచి ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రిగా పేరొందారన్నారు. ఒకనాడు కేవలం ఆదాయ ధృవీకరణ పత్రం, కులధృవీకరణ పత్రం కావాలంటే మండల కార్యాలయాల చుట్టూ రెండు, మూడు రోజుల పాటు తిరగవలసి వచ్చేదన్నారు. అయితే ఇప్పుడు ఇంటి వద్ద నుండే వాలంటీర్ ద్వారా అప్లికేషన్ పెట్టుకున్న 48 గంటలలోపు వాలంటీర్ ఇంటికి తీసుకువచ్చి లబ్ధిదారులకు అందజేస్తున్నారన్నారు. నాణ్యతతో ఎక్కడా రాజీ పడకుండా ఒక మంచి భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్‌ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్‌లు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషిల్‌మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన



ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి గంగయ్య

యాడికి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శనివారం డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో రహదారుల భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణీకులను వారి భద్రతను దృష్టిలో వుంచుకుని వాహనాలు నడపాలన్నారు. లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తదితర రోడ్డు భద్రత నియమాల గురించి ఆటో డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జునరెడ్డి, సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన అధికారులు

వార్త ప్రభావం

యాడికి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



డిప్యూటి తహశీల్దార్‌లో మాట్లాడుతున్న మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి

స్థలం మంజూరు సంకల్పం తకరారు అనే వార్తకు శనివారం అధికారులు స్పందించారు. గత చాలా కాలం నుండి మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన జగనన్న ఇంటి స్థలాల సమస్యను పలువార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో శనివారం వార్త దినపత్రికలో స్థలం మంజూరు సంకల్పం తకరారు అనే వార్త కథనాన్ని ప్రచురించడం పాఠశాలకు విదితమే. స్పందించిన అధికారులు, నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు శనివారం యాడికి తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమై త్వరలోనే జగనన్న కాలనీలో ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో ఇంటి పట్టాలు మంజూరు చేస్తారని వారు తెలపడంతో జగనన్న కాలనీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ, ఆర్ఐ ఆనంద్‌బాబు, గ్రామ రెవెన్యూ అధికారి కుమార్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల వ్యక్తిగత వివరాలు వెల్లడించడం చట్టరిత్యా నేరం..!



సమావేశంలో మాట్లాడుతున్న హై కోర్టు న్యాయవాది కోరి చంద్రశేఖర్

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల వ్యక్తిగత సమాచారం, చిరునామాను వెల్లడించ డం చట్ట రిత్యా నేరమ వుతుందని హైకోర్టు న్యాయవాది కోరి చంద్రశేఖర్ అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం జరిగిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది కోరి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఎవరైనా పాఠశాలలు, కళాశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఏదైనా సమాచారం కోసం ధరఖాస్తు చేసుకుంటే అలాంటి దరఖాస్తుదారుల వివరాలను గోప్యంగా ఉంచాలని అలా కాకుండా రాజకీయ నాయకులకు దరఖాస్తు సంబంధంలేని ప్రభుత్వ వ్యవస్థలకుగాని, బాహ్య ప్రపంచంలోవున్న ఎంతటి స్థాయిలోవున్న వారికిగాని విషయాలను చేరవేయడం చట్ట రిత్యా నేరంగా పరిగణించబడుతుందని 12-04-2023 లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 21 కింద రూపొందించిన రూల్స్ ప్రకారం సమాచార హక్కు చట్టాన్ని వినియోగించి చట్టం అమలు కోసం కృషి చేస్తున్న దరఖాస్తుదారులు, కార్యకర్తలపై ఎలాంటి దావాలు వేయడంగాని, ప్రాసిక్యూట్ చేయడంగాని కుదరదన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల కార్యకర్తలపై చర్యలు తీసుకొనే అధికారం ఎవరికీ లేదని ఢిల్లీ హైకోర్టు డబ్ల్యూపీ (సి) నంబర్ 5688/2010 సీయం నంబర్ 11183/2010 కేసులో 12-01-2011న తీర్పు ఇచ్చిందన్నారు. అవగాహన కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జి.వన్నూరుసాబ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, విశ్రాంత ఉద్యోగులు ఎ.వీరన్న, ఎన్.నారాయణ, ఎం.ఎర్రిస్వామి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశం

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యం.డి.అమృత్‌రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు యం.నరసింహులు అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, అన్నిశాఖల మండలస్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు, గౌరవ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను 8వ తేదీలోపు అందించాలని ఎంపీడీఓ సూచించారు.

## విద్యార్థుల హెయిర్ కటింగ్ సరిగా లేదని బయటకి పంపిన ప్రిన్సిపాల్



ఎర్రటి ఎండలో నడుచుకొని వెళుతున్న విద్యార్థులు

నల్లచెరువు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విద్యార్థుల హెయిర్ కటింట్ సరిగా లేదని పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ అర్ధాంతరంగా కొట్టి బయటికి తరిమిసిన సంఘటన నల్లచెరువు మండలంలోని ఏపి మోడల్ స్కూల్‌లో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే ఏపిమోడల్ స్కూల్ విద్యార్థులు మండుతున్న ఎండలో నడుచుకుంటూ వెళుతుండటంతో రోడ్డుపై వెళుతున్న ప్రయాణికులు విద్యార్థులను ఆపి ఎందుకు వెళుతున్నారని కారణం అడగగా మా ప్రిన్సిపల్ కటింగ్ సరిగ్గా లేదని కొట్టి తరిమేయడంతో మేము నడుచుకుంటూ వెళ్తున్నామని, మా బస్సు పాసులు 12:30 వరకు చెల్లవని, వాళ్లు బాధతో ప్రయాణికులతో చెప్పుకున్నారు. కొందరు పిల్లలు అయితే ఉదయం అల్పాహారం కూడా చేయలేదని, వారు ఎండకు నడుస్తుంటే కళ్ళు కూడా తిరుగుతున్నాయని బాధపడుతున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ కటింగ్ సరిగా లేదని పంపించేశామని దాటవేసే విధంగా సమాధానం చెబుతున్నాడు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్‌చేయగా మా పిల్లలను ఎర్రటి ఎండలో బయటికి తరిమేశారు అదే ఉపాధ్యాయుల పిల్లలను అయితే అలా చేసేవారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘాజేఖాన్‌పల్లిని సందర్శించిన స్పెయిన్ దేశస్తులు



గ్రామాన్ని సందర్శించిన స్పెయిన్ దేశస్తులు

నల్లచెరువు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఘాజేఖాన్‌పల్లిని ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో స్పెయిద్ దేశస్తులు దత్తత తీసుకోవడంతో శనివారం 40 మంది స్పెయిన్ దేశస్థులు సందర్శించడం జరిగింది. ఆర్‌డిటి సంస్థ గత 12 సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి చేసిన గ్రామాలను స్పెయిద్ దేశస్తులు అక్కడికి చేరుకొని పూర్ ఫ్యామిలీలను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ సుకన్య, ఆర్‌డిఓ శాంతమ్మ, సిఓ మస్తాన్, విలేజ్ డెవలప్‌మెంట్ చైర్మెన్ నరసింహులు, సిబిటి రమణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను హత్య చేయడం దారుణం



కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

విశాఖపట్టణం జిల్లాలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రమణయ్యపై దాడి చేసి హత్య చేయడాన్ని ఖండిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఉద్యోగులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తహశీల్దార్‌ను హత్య చేయడం దారుణమన్నారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేష్, ఆర్ఐ కిష్టప్ప, విఆర్ఓలు నరసింహులు, వెంకటనారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

పుట్లూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ

మండలంలోని ఏ.కొండాపురం - తాడిపత్రి ప్రధాన రహదారిలో ఎస్ఐ హేమాద్రి సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా లైసెన్స్‌లు, ఆర్‌సి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సి, లైసెన్స్ తప్పకుండా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

నల్లమాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త


మండల పరిధిలోని గోపేపల్లి తండాకు చెందిన దేవలా నాయక్ అనే వైసిపి కార్యకర్త ఇంటి నిర్మాణం కొరకు నల్లమాడ మడలం వైసిపియువ నాయకుడు టి.డి.కృష్ణ సుమన్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఇటీవల దేవలా నాయక్ ఆయనను కలుసుకొని తన సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు తనకు సాయం చేయాలని కోరగా, వెంటనే స్పందించిన ఆయన రూ.30 వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా దేవలా నాయక్ టి.డి.కృష్ణ సుమన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.



ఇంటి నిర్మాణం కొరకు సాయం పొందిన దేవలా నాయక్

## మన జీవితాల్లో వెలుగులు నింపిన జగన్ కోసం ఒక్కసారి మీరు ఫ్యాన్ గుర్తు పై బటన్ నొక్కలేరా..?

- మీకోసం జగనన్నను మరోసారి గెలిపించుకోండి
- తెలుగుదేశం పార్టీ చెప్పే మాయమాటలు చెప్పి నమ్మి గెలిపించుకుంటే వచ్చిన తొలిరోజు నుంచే దోపిడికి తెరతీస్తాడు తస్మాత్ జాగ్రత్త
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఆసరా మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

జగన్ వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా తరచూ బటన్ నొక్కి 2.53 లక్షల కోట్లు అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇన్ని సార్లు బటన్ నొక్కి మన బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేసి మన జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న కోసం ఒక్కసారి మ ఈరు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కలేరా..? జగన్‌ను మరోమారు గెలుపించుకోండి.. తెలుగుదేశం పార్టీ చెప్పిన మాయమాటలు చెప్పి నమ్మి గెలపించుకుంటే వచ్చిన తొలి రోజు నుంచే దోపిడికి తెరతీస్తారని తస్మాత్ జాగ్రత్త అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కనగానపల్లి మండలం కనగానపల్లి, యలకుంట్ల, తగరకుంట, మద్దెల చెరువు, చంద్రాచర్ల, మామిళ్లపల్లి గ్రామాల్లో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా సభల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల పేరుతో మహిళల ఖాతాల్లో 2.55 లక్షల కోట్లు జమా చేయడం వెనుక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కష్టానిన ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అదే చంద్రబాబు గత ప్రభుత్వంలో ఎందుకు చేయలేకపోయాడో ఒకసారి ఆలోచించాలన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే జగనన్న ఎంత మేలు చేశాడు, మరోమారు అవకాశం కల్పిస్తే ఇంకా ఎంత మేలు చేస్తాడో ఒకసారి ఆలోచించాలన్నారు. చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను సర్వనాశనం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



అవ్వను ఆపాప్యయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

అమరాపురం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:



ప్రిన్సిపల్ దృశ్యం

మండల పరిఇలోని హలుకూరు గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబెద్కర్ సాంగిక సంక్షేమ గురుకుల బాలికల పాఘశాల మరియు బాలికల కళాశాల యందు 2024-25 సంవత్సరమునకు గాను ఆంగ్ల మాధ్యమం నందు 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరమునకు ప్రవేశమునకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు.ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న,పంవ తరగతి చదువుతున్న బాలికలు అర్హులని అసక్తి గల బాలికలు ఈ నెల 23వ తేదిలోపు అన్లైల్ ద్వారా దరఖాస్తులను చేసుకోవచ్చని ఆమె తెలిపారు.కళాశాల యందు బైపిసి మరియు ఎంపిసి కోర్సులు కలవని పేర్కొన్నారు.తెల్ల రేషనఖ కార్డు,ఈధార్ కార్డు,కుల ధృవికరణ పత్రాలతో అన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9014308884కు సంప్రదించాలని అమె కోరారు.

## ఆడుదాం ఆంధ్రాలోని నియోజకవర్గ స్థాయి ద్వితీయ స్థానం

అమరాపురం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:



ఉపాధ్యాయ బృందం అభినందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు అబుదాం ఆంధ్రా కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ మరియు బ్యాడ్మిటన్ ఆట యందు ద్వీతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ వీణమ్మ,పిడి రోజా.పిఈటి భాగ్యమ్మ యరియు ఎపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్,పిడి విద్యార్థులను అభినందించారు.మడకశిర యందు జడ్పిటిసి నరసింహమూర్తి చేతుల మీదుగా మెడల్స్‌తో పాటు పర్టిఫికెట్లు,మెమొంటో మరియు ప్రైజ్‌మనిని అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మావతి మాట్లాడుతూ పట్టిలో మాణిక్యంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించడానికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకోని వచ్చి క్రీడా స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపుతున్నట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో జిల్లా రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా ఆటల పోటిల్లో విజయం సాధించాలని అమే పేర్కొన్నారు.ముఖ్యంగా పుట్టిన గ్రామానికి చదివిన పాఠశాల పరంగా కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అమె తెలిపారు.

## బదీలి అయిన ఎంపిడిఓకు ఘన సన్మాణం

గోరంట్ల,పిబ్రవరి 3,ప్రభాతవార్త:



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల మండల ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తు ఎన్నికల నేపధ్యంలో బదీలి అయినా రఘునాథ్ గుప్తాను శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ప్రమీలా మూర్తి ఆధ్వర్యంలో దుశ్శాలవా,పూల మాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపిపి ప్రమీలామూర్తి మాట్లాడుతూ ఎంపిడిఓగా రఘునాథ్‌గుప్తా మండలంలో ఎన్నా ప్రజా సమస్యలు పరిష్కారించారని ప్రజలు ఎప్పుడు గుండేల్లో పెట్టుకుంటారన్నా రు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,గ్రామ సచివాలయ సిబ్బంది,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు,అగ్రికల్చర్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,మండల ఆధికారులు పాల్గొన్నారు.

